క్లుప్తంగా

నేడు చెవిరెడ్డి ఆత్మీయ సమ్మేళనం

దర్శి: నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో ఆత్మీయ సమ్మేళనం ఉంటుందని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు దర్శి పట్టణంలోని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి నివాసం, ఉదయం 10 గంటలకు దొనకొండ మండలంలో, మధ్యాహ్నం 12 గంటలకు కురిచేడు మండలంలో, సాయంత్రం 6 గంటలకు ముండ్లమూరు మండలంలో, రాత్రి 8 గంటలకు తాళ్లూరు మండలంలో ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్ సీపీ జెండాతోనే ఆత్మగౌరవం



ప్రచారం చేస్తున్న కృష్ణచైతన్య

మార్కాపురం టౌన్: వైఎస్సార్ సీపీ జెండాతోనే బడుగులకు ఆత్మగౌరవం దక్కిందని ఆ పార్టీ యువ నాయకుడు అన్నా కృష్ణచైతన్య పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. గురువారం సాయంత్రం మార్కాపురం 34వ బ్లాక్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిర హనుమారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, కొత్త కృష్ణ, బుశెట్టి నాగేశ్వరరావు, నాయకులు దూదేకుల ప్రసాద్, రంగలక్ష్మి, భాగ్యమ్మ, వనజ, ఎం శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, రోజ్‌లిడియా, కొప్పరపు కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీ విజయం చారిత్రక అవసరం



మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు, ఎంపీపీ

తర్లుపాడు: ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి నిరంతరం భరోసా కల్పించేందుకు వైఎస్సార్ సీపీ తిరిగి అధికారంలోనికి రావడం చారిత్రక అవసరమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మురారి పేర్కొన్నారు. మండలంలోని ఓబాయపల్లిలో మురారి, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, సర్పంచ్‌లు గంటా వెంకటరెడ్డి, గాయం శ్రీనివాసరెడ్డి, గుమ్మా రాజేంద్ర ప్రసాద్, పార్టీ నాయకులు శివన్నారాయణరెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో పేదలకు పక్కా గృహాలు



ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి

గిద్దలూరు రూరల్: జగనన్న పరిపాలనలో గుడిసే లేని రాష్ట్రంగా తయారై పేదలకు పక్కా గృహాలు దక్కాయని వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని మోడంపల్లిలో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించాలన్నారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ కాతా దీపికా, కౌన్సిలర్లు దేమా చాడేశ్వరి, దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్‌వలి, కంచిపల్లె సర్పంచి సమాధుల వెంకటరాజమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు దేమా శ్రీరాములు యాదవ్, చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, గుల్లా రామకృష్ణారెడ్డి, కలువ సుబ్బారావు, కావేటి ఈశ్వర్ నాయుడు, పోలేపల్లె శివ, పాలుగుళ్ల నరసింహారెడ్డి, సూరేపల్లె రామకృష్ణ, ముద్దర్ల శ్రీనివాసులు, బాలచెన్నయ్య, బండారు నిర్మలాదేవి, బెల్లం రమాదేవి, పాలుగుళ్ల అనసూయ, సునీల్‌రెడ్డి, అపర్ణరెడ్డి, మైనార్టీ నాయకులు గఫూర్ పాల్గొన్నారు.

ముస్లింలకు అండగా వైఎస్సార్ సీపీ



గిద్దలూరు: ఈద్గా వద్ద ముస్లిం పెద్దలతో ఎమ్మెల్యే కేపీ



యర్రగొండపాలెం: రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న తాటిపర్తి



రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు



దర్శి: ప్రత్యేక ప్రార్థనల్లో డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

గిద్దలూరు రూరల్: ముస్లింలకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని ఆ పార్టీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. రంజాన్ సందర్భంగా పట్టణంలోని కొంగలవీడురోడ్డు ఈద్గా వద్ద ముస్లింలతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో ఈద్గాల వద్ద ప్రార్థనలు చేయడం ఆనందంగా ఉందన్నారు. నంద్యాల రోడ్డులోని ఈద్గా, ముండ్లపాడు, అంబవరం, కె.ఎస్.పల్లె, కంచిపల్లె, ఉయ్యాలవాడ, కొమ్మునూరు వంటి గ్రామాల్లోని ముస్లింలు రంజాన్ మాసం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మతపెద్దలు ఖురాన్ గ్రంథంలోని అంశాలను వారికి తెలియజేశారు. కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్‌వలి, కౌన్సిలర్ పెద్దవలి, వైఎస్సార్ సీపీ నాయకులు లతీఫ్ ఖాన్, బాషా, మస్తాన్, గఫూర్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: నెల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు గురువారం రంజాన్ పండగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని వందలాది మంది ముస్లింలు ఈద్గా వద్ద ప్రత్యేక సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ మాసంలో నెల రోజుల పాటు క్రమం తప్పకుండా ఉపవాస దీక్షలను ఆచరించటంతో పాటు ఐదు పూటలా నమాజ్, రాత్రి వేళల్లో తరావీహ నమాజ్ ఆచరించిన ముస్లింలు గురువారం పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీశైలం రోడ్డులో ఉన్న ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. షబ్బీర్ మౌలానా, ఇబ్రహీం మౌలానాల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకున్నారు. కంభం: మండలంలో రంజాన్ పండగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారు జామున స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ర్యాలీగా ఈద్గాకు, మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనలు ముగించుకొని వచ్చిన తర్వాత స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఉల్లాసంగ గడిపారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ కంభం ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్దకు వచ్చిన ప్రజల కోసం యువకులు మజ్జిగ, మంచి నీటి సౌకర్యం కల్పించారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కురిచేడు: ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. నెల రోజుల పాటు కఠోర దీక్ష చేసి పర్వదినం రోజు దీక్ష విరమణ చేశారు. ముస్లింలందరూ ఈద్గా వద్ద చేరి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మతపెద్ద ఆఫీసా పవిత్ర ఖురాన్ సారాంశాన్నిచెబుతుండగా అందరూ భక్తితో విన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని ముస్లింలు భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినాన్ని గురువారం జరుపుకున్నారు. మండలంలోని బేస్తవారిపేట, చింతలపాలెం, కొత్తపేట, వంగపాడు, గలిజేరుగుళ్ల, శింగరపల్లె, పూసలపాడు, చెన్నుపల్లె గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

అర్ధవీడు (బేస్తవారిపేట): మండలంలోని ముస్లింలు అర్ధవీడు, పాపినేనిపల్లె, దొనకొండలోని ఈద్గాల వద్ద రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలు పాటించి, నెలవంక కనిపించడంతో రంజాన్ పండగను గురువారం జరుపుకున్నారు. ఎస్సై అనిత ఈద్గాల వద్ద పోలీసులతో బందోబస్త్ ఏర్పాటు చేశారు.

యర్రగొండపాలెం: రంజాన్ పండగ సందర్భంగా స్థానిక పెద్ద మసీదు ఆవరణలో ఉన్న ఈద్గా వద్ద గురువారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మౌలానా హిదాయతుల్లా సందేశం ఇచ్చారు. ప్రార్థనలు ముగిసిన తర్వాత వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఈద్గా వద్దకు చేరి ముస్లింలతో ఆలింగనం చేసుకొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, ఎం.కరీముల్లా బేగ్, కందూరి గురుప్రసాద్, బి.బాలచెన్నయ్య, రావూరి సుబ్బారావు, కొత్రపోలు సుందరరావు, మేడగం వెంకటరెడ్డి, జయరావ్, టి.రాంబాబు పాల్గొన్నారు.

ముండ్లమూరు: మండలంలోని ముస్లింలు గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పెద ఉల్లగల్లు, పసుపుగల్లు, వేముల, పులిపాడు, ఉమామహేశ్వరపురం, మారెళ్ల, ముండ్లమూరు, ఈదర గ్రామాల్లో ముస్లింలు ఈద్గా వద్ద ప్రార్థనలు చేశారు.

తాళ్లూరు (ముండ్లమూరు): తాళ్లూరు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు నిర్వహించారు. మల్కాపురం, తూర్పుగంగవరం, రామభద్రాపురం, గంగపాలెం, నాగంబొట్లపాలెం గ్రామాల్లో ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

కొమరోలు: మండలంలో ముస్లింలు గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని చిన్న మసీదు, పెద్ద మసీదు వద్ద ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు.

మార్కాపురం/పొదిలి/తర్లుపాడు/కొనకనమిట్ల: రంజాన్ పర్వదినాన్ని గురువారం మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఉదయం తక్బీర్ చదువుతూ ఈద్గాల వద్దకు చేరుకుని నమాజ్ చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రార్థనల అనంతరం పేదలకు దానధర్మాలు చేశారు. మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ మగ్బుల్‌బాషా, కౌన్సిలర్లు సిరాజ్, సలీమ్, షెక్షావలి, నాసర్‌వలి, డి.ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు అమీరుల్లాఖాన్, ఆసీఫ్‌ఖాన్, సామాజికవేత్త నజీర్ అహ్మద్, మైనార్టీ నేత ఉస్మాన్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఫరతుల్లా బేగ్, షాదీఖానా కమిటీ చైర్మన్ ఇస్మాయిల్, మాజీ వైస్ చైర్మన్ షెక్షావలి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

➤ పొదిలిలో పెద్ద మసీదు హఫీజ్ నమాజ్ చేయగా, ప్రభుత్వ ఖాజీ ఖుద్బా వినిపించారు. ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, ప్రశాంతమైన జీవితం గడపాలని మసీదు పెద్దలు సందేశమిచ్చారు. అన్నా కృష్ణచైతన్య ఈద్గా వద్దకు చేరుకుని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఎస్సై కోటయ్య, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రావూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శీతలపానీయాలు పంపిణీ చేశారు.

➤ తర్లుపాడు, తుమ్మలచెరువు, మీర్జపేట, పోతలపాడు తదితర గ్రామాల్లో రంజాన్ పర్వదిన వేడుకలు ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ముస్లింలు తమ స్నేహితులను రంజాన్ విందుకు ఆహ్వానించారు.

➤ కొనకనమిట్ల, గొట్లగట్టు, సిద్ధవరం, చినారికట్ల గ్రామాల్లో రంజాన్ ప్రార్థనలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ఒకరికొకరు ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

రాచర్ల: రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని అనుమలవీడు, ఆకవీడు, అరవీటికోట, రాచర్ల, యడవల్లి, గుడిమెట్ట, సంగపేట, పాకలవీడు, గౌతవరం, జేపీ చేరువు, అచ్చంపేట, చోళ్లవీడు గ్రామాల్లో ముస్లింలు గురువారం ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఈద్గాల వద్దకు వచ్చిన పేద ప్రజలకు దానధర్మాలతో పాటు అన్నదానాలు చేశారు. అనుమలవీడులో జామీయ మసీదు హఫీజ్ సయ్యద్ అహ్మద్ ఈద్గా వద్ద పవిత్రమైన దివ్యఖురాన్‌లోని ముఖ్యమైన అంశాలు చదివి వినిపించారు.

దొనకొండ: ముస్లింలు రంజాన్ పవిత్ర మాసంలో కఠోర ఉపవాసాలతో ఖురాన్ పఠనం చేస్తూ గురువారం రంజాన్ పండగను ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లోని ముస్లింలు ఐక్యంగా కలిసి దొనకొండ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, వైఎస్సార్ సీపీ మాజీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డిలు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

త్రిపురాంతకం: రంజాన్ పండగను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. త్రిపురాంతకంతో పాటు మండలంలోని దూపాడు, మేడపిలో ముస్లింలు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

దర్శి: మండలంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని ఈద్గా మైదానంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇమాంలు, మౌజన్‌లు తమ సందేశాన్ని అందజేశారు.

సంక్షేమ ప్రభుత్వానికి మద్దతివ్వండి



కందివారిపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న అన్నా రాంబాబు, పక్కన జంకె

- మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు

మార్కాపురం రూరల్: రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ఆ పార్టీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి మార్కాపురం మండలంలోని కందివారిపల్లి, రాయవరం గ్రామాల్లో అన్నా రాంబాబు పర్యటించారు. ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, మెడికల్ కాలేజీ త్వరలోనే అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. మే 13న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో ఒక ఓటు తనకు, మరో ఓటు ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఏపీఐఐసీ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌ను రెండోసారి సీఎంగా గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ నారుబాపన్‌రెడ్డి, కందివారిపల్లి సర్పంచ్ కుకట్లపల్లి పెద్ద శ్రీను, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, మాజీ ఎంపీపీలు పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, ఎం.పోలయ్య, కందివారిపల్లి గ్రామ పార్టీ నాయకులు పి.లక్ష్మీరెడ్డి, అల్లూరిరెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, వీరారెడ్డి, పి.కొండారెడ్డి, వి.వెంకటేశ్వరరెడ్డి, చిన్న అల్లూరిరెడ్డి, సుబ్బారెడ్డి, పోలిరెడ్డి, పెద్దిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఆది, కె వెంకటయ్య, ఎస్ వెంకటేశ్వరరెడ్డి, వైయస్సార్‌సీపి నాయకులు సబ్బసాని వెంకటేశ్వర్లు, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, మండలపార్టీ కన్వీనర్ సత్యనారాయణ యాదవ్, కోఆప్షన్ మెంబర్ షేక్ మహమ్మద్‌రఫీ, మహిళా నేత కంది ప్రమీలారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలి

- వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్



తాటిపర్తికి ఘనస్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

త్రిపురాంతకం: అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని, తిరిగి ఆయన్ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని ఒడ్డుపాలెం, ఒడ్డుపాలెం ఎస్సీ కాలనీ, కంకణాలపల్లి, కంకణాలపల్లి ఎస్సీ కాలనీల్లో గురువారం ఆయన ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. తాటిపర్తి చంద్రశేఖర్‌కు అడుగడుగునా మహిళలు పూలు చల్లి స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో వచ్చిన యువకులు కేరింతలు కొడుతూ జై జగన్ నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. చంద్రశేఖర్‌కు గడపగడపలో ప్రజలు స్వాగతం పలుకుతూ తమ మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనతో పాటు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చుకుంటామని ప్రజలు హామీ ఇచ్చారు. పథకాలు నిరంతరం కొనసాగించే ముఖ్యమంత్రి జగనన్న అని, ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేర్చారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ లందించే ప్రభుత్వాన్ని తిరిగి అధికారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రజలు పేర్కొన్నారు. త్రిపురాంతకం అంబేడ్కర్ కాలనీకి చెందిన నూతలపాటి దానయ్య, గొట్టిముక్కల బాలచెన్నయ్య, బొందలపాటి మస్తాన్, సంకూరి చెన్నయ్య కుటుంబాలతో వచ్చి టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. ఒడ్డుపాలెం ఎస్సీ కాలనీలో ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న మదనపల్లి నాసరయ్యను పరామర్శించారు. పార్టీ పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, మహిళా జిల్లా సహాయ కార్యదర్శి సరళ, సచివాలయ కన్వీనర్ చల్లా యల్లారెడ్డి, ఎంపీటీసీ ఎస్.సుబ్బారావు, యూత్ కన్వీనర్ ఆళ్ల కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, వీరయ్య, రంగబాబు, సుబ్రహ్మణ్యం, కోట సుబ్బారెడ్డి, శంభిరెడ్డి, వెంకటరెడ్డి, కొటిరెడ్డి, భాస్కరరెడ్డి, బాలు, కేవీఆర్, కన్నా, గాలెయ్య, మల్లికార్జున్, బాలకోటిరెడ్డి, గాలెయ్య పాల్గొన్నారు.

నేటి తరానికి ఆదర్శనీయుడు పూలే



పూలేకు నివాళులర్పిస్తున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: జ్యోతిరావు పూలే పేద ప్రజలకు అందించిన సేవలు మరువ లేనివని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. కురిచేడు మండల కన్వీనర్ సుబ్బయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలిముూటి దేవప్రసాద్, వ్యవసాయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొరివి ముసలయ్య, సర్పంచ్ రాము, బీసీ నాయకులు బల్లగిరి శీనయ్య, అంకాల శ్రీను, నారాయణ, అన్నవరపు రవి, నారాయణ, చెరుకూరి జగన్, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, కొడవటి జాన్, గర్నెపూడి సామ్యేల్, కోరే సుబ్బారావు పాల్గొన్నారు.

42 మద్యం బాటిళ్లు పట్టివేత

బేస్తవారిపేట: మండలంలోని పెద్ద ఓబినేనిపల్లెలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారనే సమాచారం అందడంతో ఎస్సై నరసింహారావు గురువారం తనిఖీలు చేపట్టారు. గ్రామంలోని ఒకరి వద్ద 32 మద్యం క్వార్టర్లు, 10 బీర్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నేతలు



టీడీపీ శ్రేణులకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు, పక్కన జంకె



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

మార్కాపురం: మండలంలోని బోడపాడు గ్రామానికి చెందిన టీడీపీ నేత, సిమెంట్ డీలర్ పి.నాగిరెడ్డి బుధవారం రాత్రి తన అనుచరులతో సహా మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అన్నా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. సర్పంచ్ ఎం.రమణారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో చేరేందుకు మరింత మంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి, జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, లయోలా చెంచిరెడ్డి, పార్టీ నాయకులు రవిచెన్నారెడ్డి, బొగ్గు సుబ్బారెడ్డి, ఎం.జనార్దన్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఆరెపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన బేల్దారి మేస్త్రిలు



కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన బేల్దారి మేస్త్రిలు

కంభం: స్థానిక లాడ్‌ఖాన్ వీధికి చెందిన బేల్దారి మేస్త్రిలు మహబూబ్ బాషా, ఖాదర్‌బాషా, బాజీద్, కరీం తదితరులు గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి పార్టీలో చేరిన బేల్దారి మేస్త్రిలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ విజయం కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆరీఫ్, ఇర్ఫాన్, ఇస్మాయిల్, ఖాజా, వహీద్, లింగాపురం మాజీ సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి విశ్వబ్రాహ్మణులు

దొనకొండ: మండలంలోని పలు గ్రామాలకు చెందిన విశ్వ బ్రాహ్మణులు 30 కుటుంబాల్లోని 150 మంది టీడీపీ నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి హోటల్ ఆచారీ ఆధ్వర్యంలో గురువారం చేరారు. ఈ సందర్భంగా దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. భద్రాచారి, వెంకటాచారి, సుబ్రహ్మణ్యాచారి, బాల వీరయ్య, వీరబ్రహ్మచారి మాట్లాడుతూ తమకు విలువలేని టీడీపీలో ఉండి ఇబ్బందులు పడటం కన్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరటం మంచిదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందించే సంక్షేమం చూసి పార్టీలో చేరామని చెప్పారు. మాజీ జెడ్పీటీసీ గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య పాల్గొన్నారు.

పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం



బూచేపల్లి కుటుంబ సభ్యులకు హారతి ఇస్తున్న మహిళలు

- ఈ నెల 18న నామినేషన్ వేయనున్నట్లు బూచేపల్లి ప్రకటన

తాళ్లూరు (ముండ్లమూరు): పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని మన్నేపల్లి, దారంవారిపాలెం గ్రామాల్లో గురువారం రాత్రి మన ఊరికి మన శివన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని మహిళలు, నాయకులు, కార్యకర్తలు హారతులతో పూలు చల్లుతూ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రచార రథంపై మాట్లాడుతూ బీవీఎస్సార్ చారిటబుల్ ట్రస్టు ద్వారా 20 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు చేస్తూ బూచేపల్లి కుటుంబం ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. తనపై నమ్మకంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికి రుణపడి ఉంటామన్నారు. సంక్షేమ అభివృద్ధి పథకాల పేరుతో నవరత్నాలను గడప గడపకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికే దక్కిందన్నారు. ఈ నెల 18వ తేదీన ఉదయం 9 గంటలకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు బూచేపల్లి ప్రకటించారు. తనను ఆశీర్వదించేందుకు మహిళలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో మండల ఇన్‌చార్జిలు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, నరసింహరెడ్డి, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు పోశం మధుసూదనరెడ్డి, కోట రామిరెడ్డి, గోళ్లపాటి మోషే, మాజీ జెడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ మంచాల వెంకటేశ్వరరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు మంచాల లక్కు వెంకటేశ్వరరెడ్డి, పోలిరెడ్డి, రమణారెడ్డి, శివారెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

రాచర్ల: గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి చెందిన సంఘటన మండలంలోని అనుములపల్లెలో గురువారం జరిగింది. వివరాలు.. అనుములపల్లె గ్రామానికి చెందిన గల్లా ఆంజనేయులు (55) అనే ఉపాధి కూలీ గ్రామానికి సమీపంలోని చెరువులో ఉపాధి పనులకు వెళ్లాడు. ఉపాధి పనులు చేస్తున్న సమయంలో గుండెనొప్పి వచ్చిందని తోటి ఉపాధి కూలీలకు తెలియజేశారు. వెంటనే ప్రత్యేక వాహనంలో రాచర్లలోని ప్రథమ చికిత్స కేంద్రానికి తరలిస్తున్న సమయంలో మార్గంమధ్యలోనే మృతి చెందాడు. అంజనేయులుకు భార్య ఈశ్వరమ్మతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.